క్లుప్తంగా

షిరిడీ సాయిబాబాకు ప్రత్యేక పూజలు



కారెంపూడి: స్థానిక అంకాలమ్మ గుడి సెంటర్‌లో ఉన్న సాయిబాబా మందిరంలో గత 49 రోజులుగా జరుగుతున్న సప్త సప్తాహ పారాయణం ప్రత్యేక పూజా కార్యక్రమాలు గురువారం ముగిశాయి. ముగింపు ఉత్సవంలో భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని బాబాకు వివిధ అభిషేకాలు, మల్లె పూల అర్చనలు, విష్ణు, సాయి చాలీసాలను పారాయణం చేశారు. పలువురు దాతల సహకారంతో ఆలయ కమిటీ పెద్దలు కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ అర్చకుడు దిలీప్ కుమార్ భక్తుల పేరుతో అర్చనలు చేసి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ పెద్దలు, దాతలు నిర్వహించారు.

ఇంటి వద్దకే వైద్యం



దాచేపల్లి: ఇంటి వద్దకే వైద్యం అందించే బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని డాక్టర్ సుచరిత అన్నారు. మండలంలోని భట్రుపాలెంలో ఇంటింటా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా గురువారం వైద్య పరీక్షలు చేశారు. సాధారణ రోగాలకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. అదేవిధంగా స్త్రీలకు సంబంధించిన సమస్యలపై బాధపడుతున్న మహిళలు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇంటి వద్దకే వచ్చి వైద్యం అందించటం సంతోషంగా ఉందని, ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సుచరిత చెప్పారు. వైద్యం చేయటంతో పాటుగా రోగాలకు సంబంధించిన మందులను ఉచితంగా అందిస్తున్నామని డాక్టర్ సుచరిత తెలిపారు. సర్పంచ్ భూక్యా కొండ నాయక్, ఎంపీటీసీ రెడ్యా నాయక్, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్య సేవల ఆన్‌లైన్‌పై అవగాహన

మాచర్ల: మాతశిశు వైద్య సేవలను ఆన్‌లైన్‌లో అప్‌గ్రేడ్ చేసే కార్యక్రమం పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని మాచర్ల డివిజినల్ డిప్యూటీ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెస్లీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా రాబోయే రోజుల్లో ఏ విధంగా వైద్య, ఉచిత సేవలందించాలో వివరంగా తెలిపారు. ఆరోగ్య గణాంకాధికారి నీలకంఠేశ్వరరావు, ఎంపీహెచ్ఈఓ శ్రీనివాసరావు, ఆర్‌హెచ్‌సీ షరీఫ్‌లు పలు సూచనలు చేశారు. వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు, సచివాలయ కార్యకర్తలు, వివిధ పీహెచ్‌సీల సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు టీకాలు



పిడుగురాళ్ల: పట్టణంలోని పశువైద్యశాలలో కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలను గురువారం వేశారు. ఇందులో భాగంగా 90 కుక్కలకు టీకాలు వేయడం జరిగిందని పిడుగురాళ్ల వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మోహన్‌రెడ్డి తెలిపారు. కుక్కల యజమానులకు వివిధ రకాల జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులపై అవగాహన కల్పించామన్నారు. ఈ క్యాక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎదురెదురుగా రెండు బస్సులు ఢీ

ప్రయాణికులు క్షేమం



విజయపురిసౌత్: ఎదురెదురుగా రెండు బస్సులు ఢీ కొన్న సంఘటన నాగార్జునసాగర్–మాచర్ల రహదారిలో గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఆర్టీసీ బస్సు హైదరాబాద్ నుంచి కనిగిరి వెళ్తుండగా నాగార్జునసాగర్–మాచర్ల రహదారిలోని ఎస్ టర్నింగ్ వద్దకు చేరుకోగా అదే సమయంలో ప్రొద్దుటూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్ ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాలేదు. రెండు బస్సుల డ్రైవర్ల ఫిర్యాదు మేరకు విజయపురిసౌత్ ఎస్ఐ పి.అనిల్‌కుమార్‌రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అన్నివర్గాలకు సముచిత ప్రాధాన్యం

- ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించండి
- ముటుకూరు సర్పంచ్ ప్రమాణ స్వీకార సభలో ప్రభుత్వ విప్ పీఆర్కే



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వేదికపై పీవీఆర్, సర్పంచి నాసరయ్య

దుర్గి: అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాలలో పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తూ, అన్ని సామాజిక వర్గాలకు వివిధ పదవులు అందించి వారికి రాజకీయంగా సముచిత స్థానం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (పీఆర్కే) అన్నారు. బుధవారం రాత్రి ముటుకూరు గ్రామ ఇన్‌ఛార్జి సర్పంచ్ గొంది నాసరయ్య ప్రమాణస్వీకార మహోత్సవ సభకు ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ పీఆర్కే, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాలుస్తూ వారికి ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక వాహనంలో పీఆర్కే, పీవీఆర్‌లు ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం జరిగిన సభలో ప్రభుత్వ విప్ పీఆర్కే మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని టీడీపీ నాయకులు అమలు కాని హామీలను ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తారని, అటువంటివారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గత నాలుగు సంవత్సరాల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చామన్నారు. మండలంలో పథకాల ద్వారా ప్రజలకు రూ. 371.47కోట్ల అందించారన్నారు. ముటుకూరు గ్రామాభివృద్ధికి కృషి చేసిన తోటకూర నాగేశ్వరరావును అభినందించారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌ఛార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో సీఎం జగన్ నాయకత్వాన్ని బలపరచి మాచర్ల గడ్డపై ఐదవసారి ప్రభుత్వ విప్ పీఆర్కేని గెలపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎంపీపీ ఏచూరి సాయి శంకర్, మార్కెట్ యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్, సొసైటీ చైర్మన్ కటకం రామారావు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు తోటకూర నాగేశ్వరరావు, పసుపులేటి వెంకటరామయ్య, ఉన్నం పెద్దబ్బాయ్, కటకం చిన వెంకటయ్య, కొల్లి హనుమయ్య, కట్టిబోయిన రవి, రామిశెట్టి బాబురావు, యకటీల బుచ్చిబాబు, జాస్తి రామ్మూర్తి, కేశంశెట్టి పెద అంజయ్య, చౌకాల బ్రహ్మయ్య, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో పేదలకు న్యాయం

మాచర్ల: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసేందుకే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్ చెప్పారు. గురువారం పట్టణంలోని సుద్దగుంతల ప్రాంతంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష పథకంలో పాల్గొని 32 మంది అర్హత కలిగిన వారికి వివిధ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి న్యాయం చేయటమే సీఎం జగనన్న లక్ష్యమన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జగనన్న సురక్ష ద్వారా లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమం మరో 20 రోజులు కొనసాగుతుందని, ఆయా వార్డులలో ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పింఛన్, ఇతర 11 రకాల ధ్రువీకరణ పత్రాలు పొందే గొప్ప అవకాశముందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఈవి రమణబాబు, మెప్మా ప్రాజెక్టు మిషన్ మేనేజర్ ఎం.సుబ్బారావు, కౌన్సిలర్ కె.సురేష్, అధికారులు పాల్గొన్నారు.

గంగవరంలో...

గురజాల: అర్హతే ప్రామాణికంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తహసీల్దార్ మీసాల దానియేలు అన్నారు. మండల పరిధిలోని గంగవరం గ్రామంలో సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరైన ప్రజలను ప్రభుత్వ పథకాల గురించి సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.అర్హత ఉంటే చాలు ఇంటి వద్దకే పథకాలు అందుతాయన్నారు. ఎంపీడీఓ ఆర్.ఫణికుమార్‌నాయక్, గ్రామ సర్పంచ్ బుక్కిశెట్టి వెంకటేశ్వర్లు, కో–ఆప్షన్ సభ్యుడు షేక్ పీర్ అహ్మద్, ఎలక్షన్ డీటీ సుబ్బారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మాచర్లలో ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్

పిడుగురాళ్లలో...

పిడుగురాళ్ల: జగనన్న సురక్ష ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు అన్నారు. పట్టణంలోని పట్టణంలోని ఎర్రవారి బజారు 15వ సచివాలయం, పిల్లల గడ్డ 16వ సచివాలయంపరిధిలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు, తహసీల్దార్ చక్రవర్తి, విద్యాశాఖ ఏపీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ చింతా వెంకట రామారావు, ఎంఎల్ఓ బ్రహ్మారెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

మాచవరం, మల్లవోలు గ్రామాల్లో...

మాచవరం: అర్హులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందించచడమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఎంపీడీఓ యు.బి.వరప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన మాచవరం, మల్లవోలు గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం గురవారం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి శ్రీకృష్ణదేవరాయలు, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి, జడ్పీటీసీ జె.శివాయదవ్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, వైస్ ఎంపీపీలు చింతపల్లి నన్నే, చల్లగుండ్ల లక్ష్మయ్య, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ వంకాయల రమేష్, కో–ఆప్షన్ మెంబర్ మహమ్మద్ జానీ, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

బిచ్చాలు నాయక్ సేవలు అభినందనీయం



మాచర్ల: వెనుకబడిన ప్రాంతంలో సేవాభావంతో ఎల్‌బీసీలో విధులు నిర్వహించిన బిచ్చాలు నాయక్ సేవలు అభినందనీయమని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని సాగర్ రోడ్డులోని వైష్ణవి రెసిడెన్సీలో జరిగిన బిచ్చాలు నాయక్ రిటైర్డ్ మెంట్, షష్టిపూర్తి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం బిచ్చాలు నాయక్ దంపతులకు ఘనంగా సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, ప్రభుత్వాసుపత్రుల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండవీటి రామకోటయ్య, రోటరీ క్లబ్ సభ్యులు, ఎల్‌బీసీ ఉన్నతాధికారులు పలువురు సన్మానించారు.

నాణ్యమైన మొక్కలను అందించాలి

మాచర్ల రూరల్: ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు నాణ్యమైన, మేలైన మొక్కలను అందించటంలో నర్సరీ యజమానులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని హార్టికల్చరల్ అధికారి ఎస్.సురేష్ కోరారు. గురువారం మండలంలోని కొత్తపల్లి, కొప్పునూరు, రాయవరం గ్రామంలో నర్సరీలను పరిశీలించి యజమానులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ లేని నర్సరీలకు నోటీసులందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

అదనపు పబ్లిక్ హెల్త్ యూనిట్‌కు స్థల పరిశీలన

మాచవరం: మండల కేంద్రమైన మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అదనపు పబ్లిక్ హెల్త్ బ్లాక్ యూనిట్ మంజూరైనట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్.ఎస్.చక్రవర్తి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పబ్లిక్‌హెల్త్ బ్లాక్ యూనిట్ నిర్మాణానికి మండల ప్రజాప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు పీహెచ్‌సీ ప్రాంగణంలోని స్థలాన్ని గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ యూనిట్ నిర్మాణం వలన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. వీలైనంత త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి, జడ్పీటీసీ శివాయాదవ్, మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, మండల కమిటీ మెంబర్ షైదా, ఆర్అండ్‌బి డీఈఈ పల్లా శ్రీనివాస్, ఏఈఈ యూసఫ్, ఎంపీహెచ్ఈఓ పట్టాభి పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘననివాళి

దాచేపల్లి: భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ వర్థంతి కార్యక్రమాన్ని పల్నాడు బలహీనవర్గాల సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. నారాయణపురం ఆర్అండ్‌బీ బంగ్లా సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి సర్పంచ్ జంగా సురేష్ పూలదండలు వేసి నివాళులర్పించారు. కౌన్సిలర్ షేక్ షరీఫ్, ముక్కం వెంకటేశ్వర్లు, నాయకులు గద్దల వేదమణి, మందా బెంజిమెన్, మందా ఏసోబు, చిన్నం రాము, రామ్మూర్తి, బలుగూరి సీతారామయ్య పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి



కోనంకి తండావాసులకు పట్టాలను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

పిడుగురాళ్ల: గిరిజనుల అభివృద్ధి కోసం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు జంగా కృష్ణమూర్తి తెలిపారు. గురువారం పిడుగురాళ్లలోని తన కార్యాలయంలో పిడుగురాళ్ల మండలంలోని కోనంకి తండాకు చెందిన తొమ్మిది మంది గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను అందజేశారు.ఎ పిడుగురాళ్ల జెడ్పిటీసీ జంగా వెంకట కోటయ్య చొరవతో ఈ పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ కోనంకి తండావాసులకు 9 ఎకరాలకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను అందించటం జరిగిందని తెలిపారు. పల్నాడు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి దుర్గాబాయి, గిరిజనులు పాల్గొన్నారు.

రైతన్నకు అండగా జగనన్న ప్రభుత్వం

జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మార్కొండారెడ్డి



గన్నవరం ఆర్‌బీకేలో రైతులు, అధికారులతో మాట్లాడుతున్న కుర్రి సాయి మార్కొండారెడ్డి

మాచర్ల రూరల్: ఆరుగాలం శ్రమించే రైతన్నల సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని, రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులను పూర్తిస్థాయిలో ఉంచటం ఆయన పాలనకు నిదర్శనమని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గన్నవరం, కంభంపాడు, పాలవాయి రైతు భరోసా కేంద్రంలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ పనులకు ముందుగానే రైతు భరోసా ద్వారా నగదు అందజేసి, ఎరువులు పూర్తి అందుబాటులోకి తీసుకొచ్చి వ్యవసాయాన్ని పండుగలా సీఎం వైఎస్ జగన్ చేస్తున్నారన్నారు. వ్యవసాయాధికారులు రైతులకు అందుబాటులో ఉండి సకాలంలో విలువైన సలహాలను అందించాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయకులు పిన్నెల్లి రామిరెడ్డి, కందుల శివారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.

రైతుభరోసా కేంద్రాలు రైతులకు వరం..

పాలువాయిగేటు(రెంటచింతల): రాష్ట్రంలోని చిన్న సన్నకారు రైతులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రైతుభరోసా కేంద్రాలు ఓ వరమని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పాలువాయిగేటు గ్రామంలోని రైతుభరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్ జలకళ పథకం కింద రాష్ట్రంలో 2 లక్షల బోర్లు ఉచితంగా వేయించడం ద్వారా 5 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. గ్రామాలలో 2.5 ఎకరాలకు పైగా సాగు భూమి ఉన్న రైతులు వైఎస్సార్ జలకల పథకం ద్వారా ఉచితంగా బోరు వేయించుకోవచ్చన్నారు. ఏఓ బోయపాటి బ్రహ్మారెడ్డి, ఇన్‌చార్జి సర్పంచ్ చింత సుబ్బారావు, ఎంపీటీసీ లావు రత్నాకర్‌రావు, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

కన్యకాంబకు సారె సమర్పణ

పెదకూరపాడు: పెదకూరపాడు శ్రీశక్తి పీఠంలోని మహాలక్ష్మి మహాసరస్వతి సమేత కన్యకాంబకు ఆషాఢమాసం సందర్భంగా పెదకూరపాడులోని వాసవి సంఘ మహిళలు సారె సమర్పించారు. ఈసందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ముప్పాళ్లలో 'కంటివెలుగు'



ముప్పాళ్ళ: మండల కేంద్రమైన ముప్పాళ్ల గ్రామ సచివాలయం పరిధిలో 3వ దశ డాక్టర్ వైఎస్సార్ కంటివెలుగు కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో కంటివైద్య నిపుణుడు మధుబాబు పాల్గొని ముప్పాళ్ళ, తురకపాలెం గ్రామాలకు చెందిన 40 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. శుక్లాలు ఉన్న వారికి అవసరమైన శస్త్రచికిత్సలు నిర్వహించటం జరుగుతుందని వైద్యులు మధుబాబు తెలిపారు. అవసరమైన వారికి కళ్ళజోళ్ళు కూడా ఉచితంగా అందిస్తామన్నారు. సర్పంచ్ ఎం.సతీష్, కో–ఆప్షన్ సభ్యుడు అజ్గర్‌వలీ, పంచాయతీ కార్యదర్శి ఆర్.నాగేశ్వరరావు, ఏఎన్ఎం జ్యోతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులకు రూ.13.40 కోట్లు మంజూరు

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



పిడుగురాళ్ల: గురజాల నియోజకవర్గంలోని రోడ్ల మరమ్మతులకు రూ. 13.40 కోట్లు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి గురువారం తెలిపారు. పిడుగురాళ్ల మండలంలోని జానపాడు గ్రామం నుంచి పందిటివారిపాలెం గ్రామం వరకు రోడ్ల మరమ్మతుల కోసం రూ.1.50 లక్షలు, గుళ్లపల్లి రోడ్డు నుంచి జూలకల్లు వరకు రోడ్డుకు రూ. 4 కోట్లు నిధులు మంజూరు అయ్యాయన్నారు. మాచవరం మండలం పిన్నెల్లి గ్రామం నుంచి పిడుగురాళ్ల మండలం లక్ష్మీపురం(తుమ్మలచెరువు చెట్టు) వరకు రహదారికి రూ. 1.20 లక్షలు, దాచేపల్లి నగర పంచాయతీ రోడ్డు నుంచి తంగెడ గ్రామం కృష్ణానది వరకు రూ. 5.70 కోట్లు, కాచవరం గ్రామం నుంచి దాచేపల్లి నగర పంచాయతీ వరకు రహదారి మరమ్మతులకు (కేశానుపల్లి) రూ. కోటి నిధులు మంజూరు అయ్యాయన్నారు. త్వరలోనే టెండర్లు పిలిచి పనులు మొదలు పెట్టటం జరుగుతుందన్నారు. ఈ రహదారుల మరమ్మతులతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోనున్నాయని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు.

వరికపూడిసెల ప్రాజెక్టుకు త్వరలో శంకుస్థాపన

ప్రభుత్వ విప్ పీఆర్కే

దుర్గి: పల్నాడు ప్రజల దశాబ్దాల కల వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణం త్వరలో నెరవేరనున్నదని పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం రాత్రి ముటుకూరు గ్రామ సర్పంచి ప్రమాణ స్వీకారం సభలో ఆయన ప్రసంగిస్తూ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రస్థాయిలో పూర్తి పర్యావరణ అనుమతులు లభించాయని తెలిపారు. పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను కలిసి పర్యావరణ అనుమతులు పొందటానికి తనవంతు పూర్తిస్థాయిలో కృషి చేశారని ప్రశంసించారు. ఈ నెలాఖరులోపు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాచర్ల నియోజకవర్గ పర్యటన ఖరారు కానున్నదని తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు వలే పర్యావరణ అనుమతులు లేకుండా తూ.తూ.మంత్రంగా శంకుస్థాపన చేసి ప్రజలను మభ్యపెట్టే సంస్కృతి తమది కాదన్నారు. సీఎం వైఎస్ జగన్ వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణానికి చిత్తశుద్ధితో కృషి చేస్తూ పూర్తిస్థాయిలో కేంద్ర పర్యావరణ అనుమతులు పొందిన తరువాతనే శంకుస్థాపన కార్యక్రమం చేపట్టే త్వరితగతిన ప్రాజెక్టును ఫేజ్ 1, ఫేజ్ 2 దశలలో పూర్తి చేయడానిక కృతనిశ్చయంతో ఉన్నారని ప్రజల హర్షధ్వానాలు మధ్య తెలిపారు. పల్నాడు రైతాంగం ప్రజల పట్ల వైఎస్సార్ కుటుంబానికి ఎనలేని ప్రేమని తెలిపారు. మండల కేంద్రమైన దుర్గి నుంచి వెల్దుర్తి మండలం ఉప్పలపాడు వరకు రెండులైన్ల రహదారి మంజూరయిందని త్వరలో నూతన రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

దాచేపల్లి: ప్రకృతి వ్యవసాయం లాభదాయకమని రైతు సాధికార సంస్థ రీజనల్ కో–ఆర్డినేటర్ ఎస్.వెంకట్రావు అన్నారు. మండలంలోని గామాలపాడు గ్రామంలోని రైతులకు ప్రకృతి వ్యవసాయంపై గురువారం అవగాహన కల్పించారు. ప్రస్తుత వ్యవసాయ విధానంలో విచక్షణ రహితంగా ఎరువులు, పురుగు మందులు వినియోగించటం వలన భూమిలో ఉన్న సూక్ష్మ జీవులు చనిపోయి భూసారం క్షీణిస్తుందని, నేల చౌడుబారిపోవటం వలన పంటపై ఎంత పెట్టుబడి పెట్టిన దిగుబడి రాక రైతులు నష్టపోతున్నారని ఆయన చెప్పారు. పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయంపై రైతులు ఆసక్తి చూపించాలని, ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన సలహాలు తాము ఇస్తామని వెంకట్రావు తెలిపారు. గ్రామాల్లోని మహిళలు ఇంటి పరిసరాల్లో కిచెన్ గార్డెన్స్ వేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె.అమలకుమారి మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగుకు ముందు పీఎండీఎస్ నవధాన్యాలు 30 రకాల విత్తనాలు కలిపి వేయాలని, పీఎండీఎస్, ఘన జీవామృతం వేయటం వలన గట్టిగా ఉన్న భూమి మెత్తగా సారవంతంగా మారుతుందన్నారు. సర్పంచ్ జంగా సురేష్, ఏఓ డి.పాపకుమారి, అధికారులు ప్రేమరాజు, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



ఆత్మహత్యకు పాల్పడిన మణికంఠ

రామవరప్పాడు: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రామవరప్పాడులోని వశిష్ట మహర్షి రోడ్డులో గురువారం ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లా మాచర్లకు చెందిన నామాల మణికంఠ(28) హరిత భార్యభర్తలు. వీరికి రెండేళ్ల పాప ఉంది. ఆరునెలలు క్రితం గ్రామంలోని రాజుల బజార్‌లో అద్దెకు వచ్చారు. మణికంఠ హెచ్‌యూఎల్‌లో సేల్స్ మేనేజర్‌గా పని చేస్తున్నాడు. తన భార్య హరిత పటమటలోని ఓ షోరూమ్‌లో విధులు నిర్వహిస్తోంది. ఈ మధ్య భార్యభర్తల మధ్య తరుచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మూడు రోజుల క్రితం ఇద్దరు వాదులాడుకున్నారు. దీంతో భార్య హరిత ఆ వీధిలోనే నివాసం ఉంటున్న తన తండ్రి ఇంటికి వెళ్లింది. అప్పటి నుంచి మణికంఠ ఇంట్లో నుంచి బయటకు రావడం లేదు. మణికంఠ కనిపించకపోవడంతో ఊరు వెళ్లి ఉంటాడని వారు భావించారు. గురువారం ఇంట్లో నుంచి దుర్వాసన రావడం గమనించిన స్థానికులు కిటికీలోంచి చూడగా వంట గదిలో ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించాడు. భార్యభర్తల గొడవలు కారణంగా మనస్థాపానికి గురై గత మూడు రోజుల క్రితమే ఉరి వేసుకుని దుర్మరణం చెంది ఉంటాడని అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న పటమట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



సంక్షేమ పథకాల కరపత్రం అందజేస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

కారెంపూడి: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని, దానికోసం జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశ పెట్టారని ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. కారెంపూడిలో 13వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పీఆర్కే గురువారం రాత్రి నిర్వహించారు. ముందుగా గంగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన పీర్ల సావిడి దగ్గర నుంచి గడప గడప కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పీఆర్కే ప్రారంభించారు. తర్వాత నాగులబావి బజారు, లింగాయత్‌ల బజారు, నాయి బ్రాహ్మణుల బజారు, సాయిబాబా గుడి ప్రాంతం, అలాగే కన్యకాపరమేశ్వరి ఆలయం చుట్టు ఉన్న ప్రాంతంలోని ప్రతి ఇంటినీ ఎమ్మెల్యే పీఆర్కే సందర్శించారు. ఇప్పటి వరకు ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని వివరించారు. వారికి అందుతున్న సంక్షేమ కార్యక్రమాలపై స్పందన తెలుసుకున్నారు. ప్రతి నెల ఒకటో తేదీనే పింఛన్ అందిస్తుండడంపై అవ్వాతాతలు, ఇతర వివిధ రకాల పింఛన్లు పొందుతున్న వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సంక్షేమం ఇలాగే కొనసాగడానికి భవిష్యత్తులో మరింత మెరుగైన పాలన అందించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు తెలపాలని ఎమ్మెల్యే పీఆర్కే ఈ సందర్భంగా ప్రజలను కోరారు. కొందరు తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రతి సమస్య వెంటనే పరిష్కారం అవుతుందని ఆ విధమైన ఏర్పాట్లు ప్రభుత్వం చేసిందని పీఆర్కే వివరించారు. అపరిష్కృత సమస్యలను జగనన్న సురక్ష గ్రామ సభ దృష్టికి తీసుకెళ్తే వెంటనే పరిష్కారం అవుతుందని పీఆర్కే వారికి వివరించారు. సర్పంచ్ రమావతు ప్రమీలాభాయి తేజానాయక్, జెడ్పీటీసీ షేక్ షఫీ, జిల్లా వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ షేక్ అక్బర్, మాజీ ఎంపీపీ జక్కా సాంబయ్య, చెన్నకేశవ స్వామి ట్రస్టు బోర్డ్ చైర్మన్ చల్లా వీర్లవరప్రసాదరావు, ఎంపీటీసీలు బొమ్మిన సావిత్రిఅల్లయ్య, షేక్ ఆరీఫ్, వేముల లింగయ్య, అంతరగడ్డ ఏసోబు, చెన్నకేశవస్వామి ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ చల్లా వీర్లవరప్రసాదరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిన అల్లయ్య, నాయకులు కరాలపాటి సుబ్బారావు, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, చీతిరాల కోటేశ్వరావు, గుండా శ్రీనివాసరావు, సూరె సుబ్రమణ్యం, కొత్తా బ్రహ్మేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. గంగమ్మ తల్లి ఆలయం వద్ద యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ పీఆర్కేకు ఘనస్వాగతం పలికారు.